తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల  కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
03 మే 2026
పేజీలు : 8

# అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి

## నియోజకవర్గ స్థాయి సభ విజయవంతం : కలెక్టర్ ఇలా త్రిపాఠి



**బోధన్, మే 02 (జనంసాక్షి ) :** అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు అయినప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం బోధన్ పట్టణం ఆచన్ పల్లిలోని ఏ.ఆర్ గార్డెన్ లో శనివారం నిర్వహించిన బోధన్ నియోజకవర్గ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి సభలో తమ అనుభవాలను తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించడానికి, సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500/–కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ఇంకనూ అర్హులు మిగిలి ఉంటే మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాలలో మిగతా 2లో





# మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ రూరల్ (జనంసాక్షి):** మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మర్రిపల్లి ప్రాజెక్ట్ ను శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ , నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా పెంచాలని అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ఆనాడు 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కు అంకురార్పణ చేశారని అన్నారు. ఆ ప్రాజెక్ట్ ద్వారా అందుతున్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా అనుసంధాన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం జరుగుతోందన్నారు. మర్రిపల్లి ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు 3,600 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మల్లారం, నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి, కొనయపల్లి, కాశయ్యపల్లి, ఎదురు గట్ల, చెక్కపల్లి, అచ్చన్నపేట, వెంకటంపల్లి, బాలరాజపల్లి తదితర గ్రామాలకు ప్రత్యక్ష, పరోక్ష లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయని, వాటిని త్వరగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు తెలిపారు. కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చపేట రిజర్వాయర్, ఎర్రచెరువు పటేల్ చెరువుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేసి రైతులకు నీరు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉన్నారు. మర్రిపల్లిలో రైతు వేదిక, గోదాముల నిర్మాణానికి భూమి కేటాయించి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన పనులు వేగంగా పూర్తి చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలు సహకరించాలని విప్ కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు కాగితాల్లో కాదు  నిజమైన లబ్ధిదారులకు చేరాలి

## ప్రజా సమస్యలను తెలుసుకోవడానికే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి, మే 02 (జనంసాక్షి)** ప్రజలకు సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేసి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశం పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి సకాలంలో చేరేలా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఒక ముఖ్య వేదికగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి అధికారి ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించి, ఫిర్యాదులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలపైనే కాకుండా నిజంగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను అధికారులు ఈ సమావేశంలో వెల్లడించారు. గృహ నిర్మాణం, పింఛన్లు, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సమగ్రంగా వివరించారు. కామారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో మరింత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజల సహకారం, అధికారుల కృషి కలిసివస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, ఆర్డీవో గిరి, మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మి, రాజు, నియోజకవర్గ సర్పంచులు, జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎస్సారార్ కళాశాలకు రెండు కొత్త ఎఐడిపి కోర్సులు



**కరీంనగర్ టౌన్ మే 2 (జనం సాక్షి)** కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఒ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 2026--27 విద్యా సంవత్సరానికి రెండు నూతన అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఎఐడిపి) కోర్సులు మంజూరయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం, బీకాం బిఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) మరియు బీఎస్సీ హెల్త్ కేర్ కోర్సులు కొత్తగా ప్రారంభం కానున్నాయి.అదేవిధంగా బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో "మెడికల్ ఫిజియాలజీ" అనే కొత్త సబ్జెక్టును ప్రవేశపెట్టారు. ఈ ఎఐడిపి కోర్సుల ద్వారా విద్యార్థులు డిగ్రీ చదువుతో పాటు పరిశ్రమలకు అనుగుణమైన ప్రాయోగిక శిక్షణ పొందే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.బీకాం (బిఎఫ్ఎస్ఐ) ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల్లో అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, బీఎస్సీ హెల్త్ కేర్ ద్వారా ఆరోగ్య రంగంలో ప్రాథమిక మరియు ప్రాక్టికల్ జ్ఞానం అందుతుందని వివరించారు. ఈ కోర్సులు విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలకంగా మారతాయని పేర్కొన్నారు.ఇక ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి పలు కోర్సుల్లో సీట్ల పెంపు కూడా చేపట్టారు. బీఎస్సీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్ కోర్సుల్లో ప్రతి ఒక్కటిలో 60 సీట్లు అదనంగా పెంచగా, బీఏ (ఇంగ్లీష్ మీడియం) మరియు బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల్లో కూడా 60 చొప్పున సీట్లు పెంచారు. దీంతో కళాశాలలో మొత్తం సీట్లు 1980కు చేరాయి.కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక సదుపాయాల ద్వారా నాణ్యమైన విద్య అందుతున్నదని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.దోస్త్ అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుండగా, మే 7 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్, మే 8 వరకు వెబ్ ఆప్షన్లు, మే 14న సీట్ల కేటాయింపు, మే 15 నుంచి 23 వరకు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి మరియు కళాశాల విద్యాశాఖ అధికారులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### అంగన్ వాడి టీచర్లకు జీతాలివ్వలేని దుస్థితిలో

# ప్రభుత్వం మాజీ ఎమ్మెలే రసమయి



**ఇల్లంతకుంట మే 2(జనం సాక్షి )** ఇల్లంతకుంట రెండు నెలలుగా జీతాలివ్వని ప్రభుత్వలో జీతాల్లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 18000 ల వేతనం ఇంకెప్పుడిస్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడి టీచర్లకు జీతాలివ్వలేని దుస్థితిలో ఉందని, రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన ఒక ప్రకనలో పేర్కొన్నారు. మార్చి,ఏప్రిల్ నెలలకు సంబంధించిన జీతాలు ఇవ్వలేదని జీతాలు లేక అంగన్ వాడి టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్ వాడి టీచర్లకు 18000 జీతం ఇస్తామని హామీ ఇచ్చిందని కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చిన 13650 జీతాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. అసలు అంగన్ వాడి టీచర్లకు ఇవ్వాల్సిన జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని, ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్ వాడి టీచర్ల ఖాతాల్లో జీతాలు వెంటనే జమ చేయాలని అన్నారు.

### వీణవంక చలివేంద్రం ప్రారంభించిన

# అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి



**వీణవంక మే 2 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు నా వంతు సహకారం అందిస్తానని తెలియజేస్తూ శనివారం రోజున100 సల్ల పాకెట్లను గ్రామస్తులకు పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్నముదిరాజ్,ముద్దసాని విద్యాసాగర్,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లేర్ల కిరణ్ గుప్తా,కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి దూలం సమ్మయ్య గౌడ్,9 వ వార్డ్ సభ్యులు గంధం ప్రశాంత్,దూలం వెంకటేష్,ఫౌండేషన్ సభ్యులు కర్రె వెంకట నర్సయ్య,మోరె మహేష్ ,దూలం సురేష్,పూదరి అనిల్,బండారి అనిల్,లక్కెపురం సాయి,గోనెల స్వరూప,పొలవేణి స్వరూప,ఆళ్ళ పుష్పలత,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### ఉపసర్పంచ్ సహకారంతో

# సీసీ కెమెరాల ఏర్పాటు

**ఇల్లంతకుంట మే 2(జనంసాక్షి )** ఇల్లంతకుంట మండలం రహీంఖాపేట ఎర్నర్సు పల్లె పెద్ద టెంపుల్ లొ సీసీ కెమెరాల ఏర్పాటు ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరావు సీసీ కెమెరాలు ప్రారంభిచారు.ప్రజలు దొంగతనాలు, నేరాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సైబర్ క్రైమ్ వంటి పై కూడా జాగ్రత్తగా ఉండాలని పిల్లల తల్లీ దండ్రులు ఎప్పటికి కప్పుడు పిల్లలను గమనించాలని వారితో రోజు కొంత సమయం గడపాలని కోరారు ఇట్టి కార్యక్రమం లొగ్రామపంచాయతీ పాలక వర్గం ప్రజలు పాల్గొన్నారు.

### చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



**ముస్తాబాద్ మే 02 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ రోడ్డ భాగ్యమ్మ భాను ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలు అధికంగా కొట్టడం వలన దాహం ఎక్కువ వేస్తది కాబట్టి తుర్కపల్లి బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది సిరిసిల్లకు వెళ్లే ప్రతి వ్యక్తికి మధ్యలో దాహం తీర్చుడానికే చలివెంద కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం పంచాయితీ కార్యదర్శి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### టెండర్లలో అవకతవకలు

# డంపింగ్ యార్డ్ సమస్యపై తీవ్ర విమర్శలు



**కరీంనగర్ టౌన్ మే 2 ( జనం సాక్షి)** కరీంనగర్ నగరంలో డంపింగ్ యార్డ్ సమస్య, టెండర్లలో అవకతవకలు, కార్పొరేటర్లపై చర్యలపై మాజీ మేయర్, కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర ప్రజలు డంపింగ్ యార్డ్ నుంచి వస్తున్న పొగ, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల కింద రూ.2 కోట్లు మంజూరైనప్పటికీ టెండర్లు ఇంకా ఓపెన్ చేయకపోవడం అనుమానాస్పదమని అన్నారు. గతంలో రూ.130 కోట్ల పనుల్లో కూడా అవకతవకలు జరిగాయని, బ్లాక్‌లిస్ట్ కాంట్రాక్టర్లకే మళ్లీ అవకాశాలు కల్పించారని ఆరోపించారు. ప్రస్తుత టెండర్లలో 'పే మిషన్' లేకపోవడం వల్లే ఆలస్యం జరుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. నగర ప్రజలు కాలుష్యంతో అనారోగ్యానికి గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. టెండర్లు వెంటనే ఓపెన్ చేసి పనులు ప్రారంభించాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ప్రజల సమస్యలపై ప్రశ్నించిన కార్పొరేటర్లపై కేసులు పెట్టడం అన్యాయమని, అవినీతి అధికారులపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అవినీతి ఆరోపణలపై తాను ఇచ్చిన ఫిర్యాదులకు రెండేళ్లుగా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు అవినీతిపై ఏకం కావాలని పిలుపునిస్తూ, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని రవీందర్ సింగ్ స్పష్టం చేశారు.

### తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీ విజయవంతం చేయండి



**హుజురాబాద్, మే 2 (జనం సాక్షి):** తెలంగాణ జన సమితి (ఒజీూ) పార్టీ 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో ప్లీనరీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముక్కెర రాజు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో నిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి అని అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారధి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ప్రజాపక్షాన నిలుస్తోందని ఆయన గుర్తు చేశారు.ధన ప్రవాహంతో సంబంధం లేని నైతిక రాజకీయాల కోసం టీజేఎస్ కృషి చేస్తోందని ముక్కెర రాజు పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయులు ఆశించిన తెలంగాణ పునర్నిర్మాణమే మా లక్ష్యం. ఆ దిశగా అడుగులు వేస్తూ, పారదర్శకమైన పాలన కోసం ప్రజలను చైతన్యపరుస్తున్నాం అని ఆయన వివరించారు.ఈ నెల 12వ తేదీన నిర్వహించ తలపెట్టిన 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి కరీంనగర్ జిల్లా నుంచి కార్యకర్తలు, నాయకులు మరియు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ ప్లీనరీ ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సతీష్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్, నాయకులు సాయి మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు



**ముస్తాబాద్ మే 02 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెంచడాన్నిమండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము.మూడు నెలల్లో మూడుసార్లు పెంచాడాన్ని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారుతెలంగాణ ప్రజలు ఆలోచించాలి. మార్చ్ ఏడవ తేదిన రూపాయలు115 ,ఏప్రిల్ ఒకటవ తేదీన 215 రూపాయలు మే ఒకటో తేదీన 993 రూపాయలు ఇప్పుడు మార్కెట్లో 3315 రూపాయలు చేరింది. చిన్న చిరు వ్యాపారుల పరిస్థితి ఏంటి 10 సంవత్సరాల క్రితం ప్రజల్లోకి వచ్చేముందు - విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెస్తానని చెప్పిన మోడీ గారు 12 సంవత్సరాల.ప్రధాని పదవిలో ఉన్న, ఎందుకు ఈ విషయం ఆలోచించడం లేదు.చిరు వ్యాపారాలను టార్గెట్ చేసిన బిజెపి ప్రభుత్వం గురించి అన్ని వర్గాల ప్రజలు చూస్తున్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం.5 రాష్ట్రాలలో ఎన్నికలు ముగియగానే అన్ని పెంచాలనే మీ ఆలోచనలను ప్రజలు గమనిస్తున్నారు మీ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్దంగా పోరాడుతామని తెలియజేస్తూ మీ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అన్నారు

# డివిజన్లలో అభివృద్ధిని ఉరకలెక్కిస్తాం

## నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సూచనల మేరకు యైటింక్లయిన్‌కాలనీలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.వార్డు సందర్శనలో భాగంగా శనివారం 15వ డివిజన్ సందర్శించి స్థానిక కార్పొరేటర్ బుర్ర శశికళ-ముత్యాలుతో కలిసి కెకె నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.మురుగునీటి కాలువలో పూడిక తొలగింపుతో పాటు చెట్ల గుబుర్లను తొలగించే పనులను పర్యవేక్షించారు.పేరుకుపోయిన చెత్త తొలగించి వీధులను పరిశుభ్రం చేయించారు.పనుల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని డివిజన్లను సమాన దృష్టితో చూస్తూ ఎంఎల్ఏ నేతృత్వంలో తెలంగాణలో ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.చాలా కాలంగా ఈ డివిజన్‌ను పట్టించుకోకపోవడంతో వెనుకబడి ఉందని అన్నారు.పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న అన్ని సమస్యలను మునిసిపల్ అధికారులు నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు.ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించి రోడ్లు, కాలువలు,మంచినీరు,వీధి దీపాలు తదితర మౌళిక వసతులన్నీ కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, శంకర్‌నాయక్, చక్రపాణి, నాయకులు మారెల్లి రాజిరెడ్డి,అనుమ రాములు, శ్రీనివాస్,రాజేష్, నగర పాలక సంస్థ ఇఇ గురువీర, వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాథ్‌లాబ్ నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి

### సింగరేణి డైరెక్టర్ ఏఎల్‌వీ సూర్యనారాయణ



**గోదావరిఖని, జనంసాక్షి:**రామగుండం ప్రాంతంలో ఆరోగ్య సేవలకు మరింత బలం చేకూర్చే కీలక అభివృద్ధి కార్యక్రమంగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఆధ్వర్యంలో రామగుండం ఏరియా హాస్పిటల్‌లో క్యాథ్‌లాబ్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ ప్రాజెక్టును రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్ పర్యవేక్షణలో సీఎంఓ డాక్టర్ కిరణ్ సారథ్యంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎ.ఎల్.వి.సూర్యనారాయణ సమీక్షించారు.క్యాథ్‌లాబ్ నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేసి, వారం నుండి పది రోజుల్లో ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.దీని ద్వారా రామగుండం ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా సింగరేణి కార్మికులకు, అత్యాధునిక గుండె వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్యాథ్‌లాబ్ అనేది గుండె సంబంధిత వ్యాధులను గుర్తించడం, చికిత్స చేయడం కోసం ఉపయోగించే అత్యాధునిక వైద్య విభాగమని వివరించారు.గతంలో గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి రావడంతో సమయం వృథా అవుతుండేది.ఇప్పుడు ఈ సదుపాయం స్థానికంగా అందుబాటులోకి రావడంతో ప్రాణాపాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.అదనంగా సింగరేణి కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఎలాంటి ఖర్చు లేకుండా అందించబడుతుందని తెలిపారు.ఈ క్యాథ్‌లాబ్‌లో అత్యుత్తమ నాణ్యత కలిగిన ఇమేజింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, సివిల్ పనులు,యంత్రాల అమరిక వేగంగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.ప్రత్యేక నిపుణులైన గుండె వైద్యులు అందుబాటులో ఉండటంతో, ఈ సదుపాయం ప్రారంభమైన తర్వాత రామగుండం ఏరియా హాస్పిటల్ సాధారణ వైద్య సేవలకు మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ సేవల కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ డాక్టర్ బి.అంబికా, ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య, డిప్యూటీ సీఎంవో ప్రసన్నకుమార్, డాక్టర్ మద్దిలేటి, వర్క్‌షాప్ ఇంజనీర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెగడాపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**బోధన్, మే 2 ( జనంసాక్షి ) :** 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 30వ తేదీ నుండి మే 23వ తేదీ వరకు కొనసాగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంట మార్పిడి విధానం అనుసరించడం ద్వారా నేలలో పోషకాల సమతుల్యత నిలబడుతుందన్నారు. ఒకే పంటను వరుసగా సాగు చేయడం వల్ల నేల సారం తగ్గిపోతుందని, సాధారణంగా ఒకే పంటను పదేపదే వేస్తే, ఆ పంటకు అవసరమైన పోషకాలు నేలలో తగ్గిపోతాయన్నారు. పంట మార్పిడి ద్వారా భూసారం పెరిగి రైతులకు స్థిరమైన ఆదాయం లభించడంతో పాటు పంట మార్పిడి వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు నేల సారం మెరుగు పడుతుంధని, కీటకాలు మరియు వ్యాధుల ప్రబలత తగ్గుతుందని, ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. పంటల దిగుబడి పెరగడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు. పంట మార్పిడి పాటించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, పర్యావరణానికి హాని లేకుండా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందన్నారు. రైతులు తమ భూమి పరిస్థితులు, నీటి లభ్యత మరియు మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరైన పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు ప్రాంతీయ చెరుకు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ బి రాకేష్, టీచింగ్ అసోసియేట్ ఎండి సిరాజ్, బోధన్ మండల వ్యవసాయశాఖ అధికారి సంతోష్ నాయక్, ఏఈఓ సుప్రియ, పెగడాపల్లి సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ షబ్బీర్, లంగ్డాపూర్ సర్పంచ్ శోభారాణి పద్మాకర్, బర్దిపూర్ సర్పంచ్ గోనె అమూల్య మహేష్, భూలక్ష్మి క్యాంపు సర్పంచ్ బాల్ రెడ్డి, పెంటాకలాన్ సర్పంచ్ కళావతి, రైతులు పాల్గొన్నారు.

## 'ఖని' 2వ అదనపు న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ



**గోదావరిఖని, జనంసాక్షి:** 2వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్‌గా శ్రీనిజ కోహిల్కర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాలలో పనిచేస్తున్న ఆమెను తెలంగాణ హైకోర్టు ఇక్కడకు బదిలి చేయగా,ఆ మేరకు భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమెను బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బల్మూరి అమరేందర్‌రావు, గుజ్జేటి సత్యనారాయణ, కమిటీ సభ్యులు అసంపల్లి రవీందర్, జవ్వాజి శ్రీనివాస్ , షానవాజ్‌ఖాన్, దాట్ల కిరణ్, మార్కాపురి తిలక్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు సూక్ష్మ రుణాలు

### జోనల్ మేనేజర్ గిరి దేశపాక



**గోదావరిఖని, జనంసాక్షి:** పేద..మధ్యతరగతి మహిళల ఆర్థిక స్వావలంబనకు సూక్ష్మ రుణాలు ఎంతో సహాయకరమని యాక్సిస్ బ్యాంకు జోనల్ మేనేజర్ గిరి దేశపాక సూచించారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఫ్రీ చార్జ్ బిజ్ యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని లెనిన్‌నగర్, భగత్‌సింగ్ సర్కిల్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారన్నారు.అనంతరం ప్రజలకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మనోహర్ , 9వ డివిజన్ కార్పొరేటర్ యుగేందర్ హాజరయ్యారు.ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్యాంకు సిబ్బందిని పలువురు అభినందించారు.అలాగే పట్టణ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రవి, చంద్రమౌళి, శ్రీకాంత్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై ఉచిత వైద్య సేవలను పొందుతూ శిబిరాన్ని విజయవంతం చేశారు.

## ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం



**మల్లాపూర్, మే 02(జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ) కార్యక్రమంలో భాగంగా, నియోజకవర్గ స్థాయిలో సమీక్షా సమావేశము కోరుట్ల లో సీ. ఎం.ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడం మరియు ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడం,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, బస్తీ దవాఖానలు, మరియు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు జిల్లా కలెక్టర్ బీ.ఎస్ లత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, తో పాటు అన్ని గ్రామాల సర్పంచ్ లు, తహసీల్దార్ రామ చందర్ ,ఎం.పి.డీ.ఓ శ్రీకాంత్,ఎం.పీ.ఓ జగదీశ్, కార్యదర్శి లు,ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,ఏ.ఓ లావణ్య,మహిళా సమాఖ్య సభ్యురాళ్లు వసంత,రోజా, జయ,వార్డు సభ్యులు ముష్కరి రమేష్,కొంపెల్లి రాకేష్, మహమ్మద్ షబ్బీర్,ఏనుగు లక్ష్మి-వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ విద్యార్థుల కృషి అభినందనీయం

## మాజీ డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్



**బోధన్, మే 2 ( జనంసాక్షి ) :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి జిల్లా స్థాయిలోనే మంచి ర్యాంకులు సాధించిన సిద్ధాపూర్ విద్యార్థుల కృషి అభినందనీయమని మాజీ డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్ స్పష్టం చేశారు. బోధన్ మండలంలోని కల్దుర్కి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించిన 10వ తరగతి విద్యార్థులు ఇటీవల వెలువడిన ఫలితాలలో మొత్తం 17 మంది సిద్ధాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు 562,546, 535, 528 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల తరపున ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గింజుపల్లి శరత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు పెద్దపీట వేయడంతో పాటు కోట్లాది రూపాయలతో రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను నిర్మించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పట్టుదలతో బెల్లాల్ గ్రామంలో 200 కోట్లలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అన్ని వసతులతో నిర్మించేందుకు పనులను సైతం ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే సిద్ధాపూర్ విద్యార్థులు ప్రైవేటు బడులకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు బోధించిన విద్యతోనే మెరుగైన ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. మునుముందు విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గింజుపల్లి శరత్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె గంగాసాగర్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, మాజీ సర్పంచ్ సుభాష్ పటేల్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రణవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాధవి వెంకటేశ్వరరావు పెళ్లిరోజు

# సందర్భంగా పుస్తె మట్టెలు పంపిణీ



**ముస్తాబాద్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం వంగపల్లి స్రవంతి బాలకిషన్ దంపతులకు వివాహానికి చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు గూడెం మాజీ సర్పంచ్ అవునూర్ ఎల్లయ్య . బంధువులకు పుస్తె మట్టెలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాధవి వెంకటేశ్వరరావు పెళ్ళి రోజు సందర్భంగా గతంలో ముస్తాబాద్ మండలంలో నిరుపేదలైనటువంటి ఎంతోమంది కుటుంబాలకు పుస్తె మట్టెలు ఇవ్వడం జరిగినది గ్రామపంచాయతీ సిబ్బందికి అలాగే ఆశ వర్కర్లకు బట్టలు పంపిణీ చేయడం జరిగినది ప్రతి నిరుపేదలైనటువంటి కుటుంబాలకు ఆర్థికంగా అలాగే హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి సహాయం చేయడానికి పెద్దమనసు చేసుకొని ముందుకు వస్తున్నందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు , గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ ఉప సర్పంచ్ దగ్గు భవితనవీన్, మాజీ ప్రజాప్రతినిధులు, చిట్టినేని శ్రీనివాసరావు, లక్ష్మీపతి వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఉత్సవాలకు ఆహ్వానం

## మంత్రి కొండా సురేఖకు పెద్ద హనుమాన్ జయంతి



**మల్యాల మే 2 (జనం సాక్షి)** దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను వరంగల్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం కొండగట్టు ఈవో ఎస్.అంజనారెడ్డి కలసి పెద్ద హనుమాన్ జయంతి ఆహ్వాన పత్రికను అందజేసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మే 10వ తేదీ ఆదివారం నుండి 12వ తేదీ మంగళవారం వరకు ఉత్సవాలు జరగనున్నట్లు మంత్రికి ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానాచారి కపిందర్, వేదపండితులు తేజాశర్మ,సూపరింటెండెంట్ సునీల్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా

# అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్ల పంపిణీ



**బోధన్, మే 2 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతులమీదుగా శనివారం జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బోధన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లను అందించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడంలో భాగంగా అంగన్వాడి టీచర్లకు పని భారాన్ని తగ్గించేందుకు, పారదర్శకంగా సేవలు వినియోగించుకునే విధంగా సెల్ ఫోన్లను అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే అంగన్వాడి కేంద్రంకు వచ్చే చిన్నారులు గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించి అంగన్వాడి టీచర్లు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, ఐసీడీఎస్ జిల్లా ఇన్చార్జి పిడి పద్మ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డి ఎల్ పి ఓ నాగరాజు, ఎంపీఓ యెల్ల వేణు, అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితునికి

# అప్పగించిన ఎస్ ఐ రవికిరణ్




**కథలాపూర్, మే 2(జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని తండ్రియాల గ్రామానికి చెందిన గత నెలరోజుల క్రితం తనయొక్క మొబైల్ ఫోన్ పోయినదని కమటం వినయ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా, అట్టి ఫిర్యాదును సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేయగ ఈరోజు అట్టి సెల్ ఫోన్ రికవరీ కాగా,దానిని బాధితునికి అందజేసినట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిధిలోని ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకొన్న ఎడల సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసిన లేదా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసిన అట్టి సెల్ ఫోను తిరిగి అప్పగించబడును అని తెలియజేశారు.

# గుండంపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మల్లాపూర్,మే 02(జనంసాక్షి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ ఆధ్వర్యంలో గుండంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్ప లత నర్సయ్య, గుండంపల్లి సర్పంచ్ డప్పుల పద్మ నర్సయ్య తో కలిసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం లో సంఘ ఆఫీసియల్ పర్సన్ ఇంచార్జి మోరపాక శ్రీనివాస్, కార్యదర్శి పాదం భూమేష్, వార్డు సభ్యులు,గ్రామ నాయకులు, రైతులు మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## పారాక్వాట్‌తో ప్రజారోగ్యానికి

# ముప్పు రౌండ్ టేబుల్ సమావేశం

- ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయ సహకారంతో ఢిల్లీలో కార్యక్రమం
- వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డికి ఆహ్వానం



**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనంసాక్షి) :** భారత దేశంలో విరివిగా ఉపయోగిస్తున్న అత్యంత ప్రమాదకరమైన గుల్మనాశని (హెర్బిసైడ్) 'పారాక్వాట్' వల్ల ప్రజారోగ్యం పై పడుతున్న ప్రభావం పై చర్చించేందుకు న్యూఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. మే 6వ తేదీన ఉదయం 11 గంటలకు ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లోని మేపుల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సమావేశానికి వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మహేష్ రెడ్డి మర్రికి ఆహ్వానం అందిందని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ సాంకేతిక భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో పారాక్వాట్ వినియోగం వల్ల తలెత్తుతున్న అధిక మరణాల రేటు, దానికి విరుగుడు లేకపోవడం వంటి కీలక అంశాలపై మేధావులు చర్చించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రమాదకర రసాయనాల నియంత్రణపై ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ రెడ్డి మర్రితో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొననున్నారు.

## జమ్మికుంట మున్సిపల్ నూతన కమిషనర్‌గా

# బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున స్వామి



**జమ్మికుంట, మే 2 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్ ల బదిలీలలో భాగంగా శనివారం జమ్మికుంటకు నూతన మున్సిపల్ కమిషనర్ గా వచ్చిన గుట్టల మల్లికార్జున స్వామి బాధ్యతలు చేపట్టారు.ఆయనకు మున్సిపాలిటీ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్‌కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక వాయిదా

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, మే 2 (జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించగా కోరం లేక ఎన్నిక వాయిదా పడినట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నాలుగు కో ఆప్షన్ లకు గాను 26 దరఖాస్తులు రాగా అందులో 22 ఆమోదించబడ్డాయని, వారికి శనివారం ఎన్నిక నిర్వహించగా కోరం సభ్యులు లేకపోవడం తొ చైర్మన్ మొలుగు ప్రశాంత్ ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. తదుపరి ఎన్నిక తేదీ కౌన్సిల్ సభ్యుల సమావేశం అనంతరం తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టి పి ఓ శ్రీధర్ ,టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఆదివరాహ దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్



**మంథని, ( జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని కమాన్ పూర్ ఆదివరాహ దేవస్థానం నూతన చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముస్త్యాల దామోదర్ శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, స్వీట్ తినిపించి ఆత్మీయ సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సైతం చైర్మన్ దామోదర్ కు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివరాహ దేవస్థానం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని.. దేవస్థానానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా పాలకవర్గం పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ ముస్త్యాల దామోదర్ కు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఇనగంటి చిన్నారావు, ఇనగంటి రామారావు, పిట్ల గోపాల్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

### కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. గత రెండు సంవత్సరాలనుండి 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నందుకు, పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషి చాలా గొప్పది అన్నారు. ఈ సంవత్సరం మంథని మండలంలో జిల్లా పరిషత్ పాఠశాల లో రెండవ టాపర్గా నిలిచి 545 మార్కులు సాధించి కన్నాల జడ్పీహెచ్ఎస్ మొదటి స్థానం లో నిలిచిన తస్లీరా ను తల్లి, తండ్రి సమక్షంలో శాలువా తో ఘనంగా సన్మానం చేసారు. అలాగే శ్రీవన్, రాంచరణ్, అభిరుద్, వర్షిత్, అంజలి, అలీషా తదితరులు 500 లకు పైన మార్కులు సాధించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్, వార్డ్ మెంబెర్ కీర్తన, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## మొక్కను నాటిన జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ ఆనంది



**మంథని, ( జనంసాక్షి ) :** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా జూబ్లీహిల్స్ లో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన అథ్లెటిక్స్ గోల్డ్ మెడలిస్ట్, సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ నల్లవెల్లి ఆనంది మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆనంది మాట్లాడుతూ.. మొక్కలు నాటే కార్యక్రమం అనేది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. మా లాంటి యంగ్ జనరేషన్ కి మీరు ఇచ్చే పెద్ద ఆస్తి మంచి వాతావరణం అన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలాని కోరారు. క్రీడా రంగంలో రాణించాలని అంటే మనసు ఉల్లాసంగా, ప్రశాంతంగా ఉండాలని అలా ఉండాలంటే మంచి వాతావరణం, ప్రకృతి ఉండేలా మనం పని చెయ్యాలి అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం లో భాగస్వామ్యం చేసినందుకు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## వేంకటేశ్వరుని దర్శించుకున్న యఫ్ టివి అధినేత

### పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**వీణవంక మే 2. (జనం సాక్షి):** వీణవంక మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి వీణవంక ముద్దుబిడ్డ యఫ్ టివి అధినేత సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆలయ అర్చకుడు సతీష్ శర్మ స్వాగతం పలికారు.అనంతరం ఈ పవిత్ర పుణ్యక్షేత్రం వీణవంక వెంకటేశ్వర దేవాలయానికి 1000 సంవత్సరాల చరిత్ర కలిగిన దివ్య క్షేత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వేల సంఖ్యలో భక్తులు కోరిన కోరికలు మొక్కులు తీరుస్తున్న కలియుగ దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వీణవంక పున్నమి జాతర బ్రహ్మోత్సవాల్లో పవిత్రమైన రథోత్సవం జరిగింది. ఈ దివ్య మంగళ గడియాలలో స్వామి వారి సేవలు పాల్గొని ప్రత్యేక దర్శనం భాగ్యం పొంది భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి,వారి వెంట మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ రాజకుమార్,మాజీ ఉప సర్పంచ్ మేకల సమ్మిరెడ్డి, అప్పని కొమరయ్య, మంథని శ్రీధర్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కృషి, క్రమశిక్షణ, మార్గదర్శకత్వం విజయానికి మంత్రం



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక వాసవ్య విద్యాలయం ఎస్ఎస్సీ--2026 ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించి మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది. పట్టణంలోనే అత్యుత్తమ మార్కులు సాధించి “టాప్ ఆఫ్ ది టౌన్”గా నిలిచిన మా విద్యార్థులు సంస్థకు అపారమైన గౌరవాన్ని తెచ్చిపెట్టారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థులను అభినందిస్తూ వారి కృషిని ప్రశంసించారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రత్యేకంగా కొనియాడుతూ, “మంచి గురువుల మార్గదర్శకత్వమే విద్యార్థుల విజయానికి పునాది” అని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను సమానంగా అభినందించడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. ఈ విజయానికి మూలస్థంభాలైన మా ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, విద్యార్థుల క్రమశిక్షణ, తల్లిదండ్రుల విశ్వాసం---ఇవే మా బలం. ప్రతి విజయానికి ఒక గురువు త్యాగం, ఒక తల్లిదండ్రి ఆశ, ఒక విద్యార్థి కష్టం దాగి ఉంటాయి. డైరెక్టర్ విక్రమవర్మ బండి మాట్లాడుతూ, “మా విద్యార్థుల విజయం మా కుటుంబ గర్వకారణం. ఉపాధ్యాయుల అంకితభావమే ఈ ఫలితాలకు ప్రధాన కారణం” అని తెలిపారు. చైర్మన్ చంద్రమౌళి బండి మాట్లాడుతూ, “విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ, సేవా దృక్పథం---ఇవే మా విద్యాసంస్థ బలం” అని పేర్కొన్నారు. 1983 నుండి నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజానికి ఆదర్శ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వాసవ్య విద్యాలయానికి ఇది మరో గర్వకారణమైన మైలురాయి.మా విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

## ఉపాధి కూలీలకు మధ్య ప్యాకెట్ల పంపిణ



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు జరిగే చోటుకు వెళ్లి ఉపాధి హామీ కూలీలను కలిసి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండతీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా వారి సమస్యలను విని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్,వార్డు సభ్యులు లింగస్వామి, మేరుగు కుమార్, గుంజపడుగు నవీన్ ,పచ్చునూరి రాజ్ కుమార్ , మిట్ట సందీప్, తూటి రాజు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లాలోని రంగంపల్లి లో ఆర్డీవో ఆఫీస్ కు ఎదురుగా గల వెంకట పద్మా ఫంక్షన్ హాల్ లో ఈనెల ఆరో తేదీన మెగా జాబ్ మేళా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారని, ఇట్టి జాబ్ మేళా నందు టెలికాం,కమ్యూనికేషన్,కస్టమర్ సపోర్ట్, సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్ మొదలగు రంగాలకు సంబంధించి 3,439 ఉద్యోగాలు కల్పించనున్నారని ఎంపీడీవో ప్రియాంక తెలిపారు. కమాన్ పూర్ మండలంలోని నిరుద్యోగ యువతి, యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రియాంక ఈ సందర్భంగా కోరారు.

## ఇల్లంతకుంటలో యాంటీ డ్రగ్స్ 2కే రన్



**ఇల్లంతకుంట మే 2(జనం సాక్షి )** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు ఇల్లంతకుంట ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ 2కే రన్ విజయవంతంగా జరిగింది. యువత, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ డ్రగ్స్ దుష్ప్రరిణామాలపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్ ను సమాజం నుంచి తరిమికొట్టేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రాజు మామిడి సంజీవ్ వార్డు సభ్యులు శ్రీకాంత్, సుమన్, వంశీ దేవయ్య , బోసగిరి రాము, నార్ల కిషన్ పాల్గొన్నారు.

సిరికొండ ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రం లో విజిలెన్స్ తనిఖీలు ?

# అక్రమ వసూళ్లపై ఆగ్రహం

## "కొనుగోలు కేంద్రాలే రైతులకు కష్టాల కేంద్రమా?"





**సిరికొండ, మే 2(జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా సిరికొండలోని ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రంలో విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఆూఖ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలలో కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. తనిఖీల సమయంలో సెంటర్ ఇన్‌చార్జ్ రాజేందర్ విధుల్లో గైర్హాజరుగా ఉండటం, ఫోన్ చేసినా స్పందించకపోవడం అధికారులు గుర్తించారు. ఏపీఎం సువర్ణ కూడా అందు బాటులో లేకపోవడం గమనార్హం. ఐకేపీ సెంటర్ లో స్వరూప మాత్రమే విధుల్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. రైతులపై భారం మోపుతున్న అక్రమ వసూళ్లు ఈ తనిఖీలలో బయటపడ్డాయి. హమాలీ పేరుతో ప్రతి సంచికి రూ. 20, లారీ డ్రైవర్ ఖర్చుల పేరిట రూ. 4 చొప్పున అదనపు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. అధికారికంగా లేని ఈ వసూళ్లు రైతులను ఆర్థికంగా నలిగిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ప్రవీణ్ కుమార్, నిజామాబాద్ ఈ తనిఖీలలో పాల్గొని వివరాలు సేకరించారు. సెంటర్ ఇన్‌చార్జ్ స్వరూపతో పాటు సిబ్బందిని విచారిస్తున్నారు.

**"వడ్లు అమ్ముకోవాలంటే డబ్బులు ఇవ్వాలా?" ? రైతుల ఆవేదన ఉప్పొంగింది**

ఐకేపీ కేంద్రాల వద్ద రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎండలో వడ్లు కుప్పలుగా పడిపోతుండగా, కొనుగోలు ఆలస్యం అవుతోంది. పైగా ప్రతి సంచికి అదనపు డబ్బులు వసూలు చేయడం రైతులకు మరింత భారంగా మారింది. "పండించేందుకు అప్పులు తీసుకుంటాం? అమ్మడానికి వచ్చేసరికి ఇలాంటివి ఎదురవుతున్నాయి. ప్రతి సంచికి హమాలీ రూ. 20, మరో రూ. 4 లారీ డ్రైవర్ కు ఆధానంగా ఇవ్వాల్సిందే అంటున్నారు. మాకు మిగిలేది ఏముంది?" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్కారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలే రైతులకు కష్టాల కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకుని, కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఏఎన్ఎం పోస్ట్ దరఖాస్తుకు ఆహ్వానం

**మల్యాల మే 2 (జనంసాక్షి):** నూకపెల్లి గ్రామంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో ఏఎన్ఎం పోస్ట్ ఖాళీగా ఉందని ఇంటర్ మరియు నర్సింగ్ సర్టిఫికెట్ల(18-45) సంవత్సరాల గల మహిళలు అర్హులని మే 4వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో జయ నరసింహారావు ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్టును పరామర్శించిన ఈరవత్రిరాజశేఖర్

**ఆర్మూర్ మే 2 (జనంసాక్షి):** ఇటీవల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స ఆపరేషన్ చేయించుకున్న జర్నలిస్టును శనివారం ఆర్మూర్ పట్టణం మహాలక్ష్మి కాలనీలో నివాసముంటున్న గణేష్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టును ఈ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్, ఫౌండేషన్ సభ్యులు ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ఫౌండేషన్ తరపున ఈరవత్రి రాజశేఖర్ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా గొప్పది అన్నారు. చీకట్లో జరుగుతున్న అన్యాయలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా విధులు నిర్వహిస్తున్న వారి పాత్ర అమోఘం అని అభివర్ణించారు. శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్ట్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కొండి రామచందర్, నూకల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు బత్తిని సత్తయ్య గౌడ్ మృతి..

- తెలంగాణ స్వరాష్ట్రం కోసం సెల్ టవర్ ఎక్కిన సత్తయ్య...
- రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలంటూ ఆమరణ నిరాహార దీక్ష..
- సత్తయ్య సేవలను గుర్తుచేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..



**చిగురుమామిడి మే02 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుందరగిరి గ్రామానికి చెందిన బత్తిని సత్తయ్య గౌడ్ అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ సందర్భంగా సత్తయ్య గౌడ్ మృతదేహంపై బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి, పూలమాలలు వేసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి, మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము కొమురయ్య, మహమ్మద్ సర్వర్ పాషా, తాళ్లపల్లి కిరణ్ కుమార్, తదితరులు ఘన నివాళులు అర్పించారు. సత్తయ్య గౌడ్ మృతికి గల కారణాలను వారి కుమారుడు బత్తిని రవీందర్ గౌడ్ ను అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారుడు, తెలంగాణ స్వరాష్ట్రాన్ని ప్రకటించాలని సెల్ ఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన నికర్సైన తెలంగాణ వాది, రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాడు రైతుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేశారని వారి సేవలను గుర్తు చేశారు. మన రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించిన సమయంలో సుందరగిరిలో పార్టీ కోసం ఎన్ని కష్టాలు ఎదురొడ్డిన తెలంగాణ కోసం ఉద్యమాలు చేశారని అన్నారు. బత్తిని సత్తయ్య గౌడ్ మృతి చాలా బాధాకరమని, వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అధైర్యపడవద్దని అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాన్ల సత్యనారాయణ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పత్తెం వీరస్వామి, బద్దం మల్లారెడ్డి, కక్కెర్ల మహేందర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరెంటు స్తంభాలు కాంక్రీట్ డిపిల కోసం ఏఈకి వినతి

**ఎల్లారెడ్డిపేట, మే 02, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్నటువంటి కరెంటు సమస్యలను పరిష్కరించాలని శనివారం మారుపాక హరిష్ ఎన్‌పిడిసిఎల్ ఎల్లారెడ్డిపేట ఏఈ దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రం సమర్పించారు. నీరటి భాను ఆర్ఎంసి ఇంటికి అనుకొని ఎల్‌టి లైన్ పోల్ ఉందని దీనివల్ల వారి ఇంట్లో నివసించే వారికి ప్రాణాపాయ ప్రమాదం పొంచి ఉందన్నారు. అట్టి పోల్‌ని ఇంటి ముందు నుంచి తొలగించి సమస్యను పరిష్కరించాలని అలాగే మారుపాక శ్రీనివాస్ ఇంటి మీద నుండి కేబుల్ వైర్ గత కొన్ని సంవత్సరాల నుండి ఉంటుందని ఆ లైన్‌ని తొలగించి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా సర్వేపల్లిలో ఉన్నటువంటి ఐరన్ డిపి ఎస్ఎస్ఐ స్థానంలో కాంక్రీట్ డిపిని ఇన్స్టాల్ చేయాలని సర్వేపల్లి రైతులు యూత్ లీగల్, హ్యూమన్ రైట్స్ సెక్రటరీ హరీష్ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించి ఎల్లారెడ్డిపేట్ ఏఈ తో మాట్లాడి వినతి



పత్రాన్ని అందజేసినట్లు హరీష్ తెలిపారు.

# అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 2 జనంసాక్షి:** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ప్రజాభివృద్ధికి కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని శ్రీరామ గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నగరపాలక సంస్థలో అన్ని విభాగాల ఉద్యోగులు సమన్వయం తో పని చేస్తూ రాష్ట్రంలోనే నిజామాబాదును మొదటి స్థానంలో నిలపాలన్నారు. ప్రజలు చెప్పే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే శాఖ పరంగా ఏదైనా సమస్యలు వస్తే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల పనితనం మెరుగుపడాలని, ప్రతి శాఖాధికారి ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. ఆబ్కారీ శాఖ బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు కృషి చేయాలన్నారు. చాలామంది మద్యానికి బానిసలై విలువైన ఇతలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు.




విద్యాశాఖ పరంగా పేద విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. నగరంలో అనేక అంగన్వాడి కేంద్రాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని, వాటిని సొంత భవనంలోకి మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమమైన నామ మాత్రంగా కాకుండా.. ప్రజలకు మేలు కలిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి, నూడా చైర్మన్ కేశ వేణు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, పసునూరి రాము, శ్రావణ్ కుమార్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శ్రమ శక్తి అవార్డు గ్రహీత అరెపెల్లి శ్రీనివాస్ కు ఘన సన్మానం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
మే డే?2026 సందర్భంగా, పర్సనల్ డిపార్ట్మెంట్, ఆర్జీ-1 విభాగంలో స్విమ్మింగ్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్న ఆరేపల్లి శ్రీనివాస్ కు ప్రతిష్ఠాత్మక "శ్రమ శక్తి అవార్డు" లభించింది. మే 1 (కార్మిక దినోత్సవం) సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం పర్సనల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో శ్రీనివాస్ కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీనివాస్ క్రీడా రంగంలో తన అంకితభావంతో సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారు. ఉద్యోగుల శారీరక దారుఢ్యానికి, సంక్షేమానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. శ్రమ శక్తి అవార్డు ఆయన కృషికి తగిన గుర్తింపు" అని పేర్కొన్నారు.అవార్డు గ్రహీత శ్రీ అరెపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ గౌరవానికి యాజమాన్యానికి, తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పివోలు హనుమంతరావు, ఫిరోజ్ ఖాన్, ఓ.ఎస్. దేవాచారి,ఆఫీస్ సిబ్బందిఅన్వేష్, సంతోష్, కృష్ణమూర్తి, అరె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాకలో రైతు,ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

### - హాజరైన మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి. డాక్టర్లు



**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :** మండలంలోని కొదురుపాక గ్రామంలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని పైడి తల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు హాజరై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఆర్ ఎస్ పూసాల డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ జయంత్, పాల్గొని, రాబోయే వానకాలంలో వేసే వరి పంటలో అనువైన రకాలపై అవగాహన కల్పిస్తూ మార్కెటింగ్ డిమాండ్ ఉన్న ఇతర వాణిజ్య పంటల అమ్మకంలో మార్కెట్ వివరాలు,ఎం ఏ ఎన్ ఓ, ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సట్టు ఉత్తమ కుమారి,ఏ ఈ ఓ, డి. ప్రశాంత్,ఉప సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## కోతు ల దాడిలో వ్యక్తికి గాయాలు

### - చేయి విరిగిన వైనం. కోతులతో పరేషాన్ అవుతున్న మున్సిపల్ ప్రజలు - పూర్తిస్థాయిలో కోతులను తరలించాలని వినతి



**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :** మరోసారి కోతులు విధ్వంసం సృష్టించాయి. మున్సిపల్ పరిధిలోని బస్టాండ్ వెనకలో గల ఎలగందుల మల్లేశం ఇంటిపైకి ఒకేసారి కోతుల మంద వెళ్లి ఇంటిలోని వస్తువులన్నీ చిందరవందరం చేయడమే కాకుండా, ఇంటి ఓనర్ ఎలగందుల మల్లేశంపై దాడి చేయడం తో మల్లేశం చేయి విరిగింది. సుల్తానాబాద్ మున్సిపల్ లోని వివిధ వార్డులలో కో తుల బెడద తప్పడం లేదని, రోజురోజుకు కోతుల విధ్వంసం పెరిగిపోతుందని, సుల్తానాబాద్ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో కోతులను తరలించాలని కోరారు.



### వంద శాతం ఫలితాలతో మెరిసిన కొండాపూర్ జడ్పీహెచ్ఎస్

## విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**సిరికొండ మే 2 (జనంసాక్షి ):**
సిరికొండ మండలం లోని కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల విజయాన్ని అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఎలాంటి లక్ష్యాలనైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, వీడీసీ పెద్దలు మరియు గ్రామ పెద్దలు కూడా పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల సిబ్బంది కృషి, విద్యార్థుల అంకితభావం వల్లే ఈ శతశాతం ఫలితాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ విద్యార్థుల కష్టంతో పదిలో మంచి ఫలితాలు

### మండల విద్యాధికారి కృష్ణహరి



**ఎల్లారెడ్డిపేట, మే 02, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్, వెంకటాపూర్, బండలింగంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించడం ఉపాధ్యాయుల కృషి ఉందని శనివారం మండల విద్యాధికారి కృష్ణహరి అన్నారు. ఎస్. స్నేహలత 572 మార్కులతో మండల ప్రథమ స్థానం, కాసారపు శ్రీకర్ 569 మార్కులతో ద్వితీయ స్థానం, దీప్తి 567 అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాధికారి గరిపెల్లి కృష్ణహరి సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గరిపెల్లి కృష్ణహరి మాట్లాడుతూ విద్యార్థుల కష్టానికి తోడు ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ, ప్రతిరోజు నిర్వహించిన స్టడీ అవర్స్ ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఉత్తీర్ణులుగా చేయడంలో ఉపాధ్యాయులు సఫలీకృతమైనారని పేర్కొన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ఫలితాలు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రాజు, వెంకటాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణహరి, శ్రీనివాస్ బండలింగంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు ఇమినైజేషన్ తప్పనిసరి చేయించాలి

### మండలం లోని కాట్నపల్లి గ్రామంలో ఎం ఐ సెక్షన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకులు డేవిడ్ దామర

**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :**
చిన్నపిల్లలకు ఇమినైజేషన్ తప్పనిసరి చేయించాలని హెచ్ పి వి వ్యాక్సిన్ రాష్ట్ర పరిశీలకులు డేవిడ్ దామర అన్నారు.శనివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి లో ఇమినైజేషన్ కార్యక్రమాన్ని పెద్దపల్లి డి ఐ ఓ డాక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పలు రకాల పరిశ్రమలు ఇటుక బట్టీలు, రైస్ మిల్స్ చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పిపోయిన వారిని గుర్తించి వేయడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. ఎంఐ 0-5 సంవత్సరాల పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలను తల్లిదండ్రులు వేయించాలని కోరారు. 16 సంవత్సరాల బాలబాలికలకు టీ టీ వేసుకోవాలని కోరారు. క్యాన్సర్ రాకుండా ఉండడానికి 14 నుంచి 15 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కోరారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా కేంద్ర ఆస్పత్రి, సిహెచ్ఓ లలో అందుబాటులో వ్యాక్సిన్ ఉంటుందని బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లు ఉదయ్ కుమార్, పరహా,హెచ్ ఈ ఓ మురళీకృష్ణ, పీ హెచ్ యన్ సౌందర్య, హెచ్.ఎస్ రోజా, అఖిల ఏ ఎన్ ఎం లు కోదూరి కవిత,భారతి, ఆశ లు పాల్గొన్నారు.



## నగరపాలక సంస్థ 45.33 శాతంతో - ఆస్తి పన్ను వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచింది..



**గోదావరిఖని, జనంసాక్షి:**
ఐదు శాతం రాయితీతో ఆస్తి పన్ను వసూలు చేయడంలో రాష్ట్రంలోని నగరపాలక సంస్థలలో రామగుండం నగరపాలక సంస్థ 45.33శాతంతో మొదటి స్థానంలో నిలిచింది.ఆస్తి పన్ను చెల్లింపుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరపు ఆస్తి పన్నుపై ఏప్రిల్ 30, 2026 వరకు 5 శాతం రాయితీ కల్పించింది.రామగుండం నగరపాలక సంస్థకు చెల్లించే ఆస్తి పన్ను చెల్లింపుదారుల నుండి ఐదు శాతం రాయితీపై మంచి స్పందన లభించిందీ.రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి మొత్తం డిమాండ్ రూ.19.23 కోట్లుగా ఉండగా ఈ రాయితీతో ఇప్పటి వరకు రూ.8.72 కోట్లు వసూలయ్యాయని నగరపాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ తెలిపారు.ఆస్తి పన్ను సకాలంలో చెల్లించిన వారికి, వసూలు చేసిన సిబ్బందిని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, కమీషనర్ జె.అరుణశ్రీ అభినందించారు.